29

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 1

(తెలుగు మీడియం)

### పార్టు - ఎ & బి

తరగతి : 9) (గరిష్ఠ మార్కులు : 40) (సమయం : 2-45 గం॥

---

మార్కులు : 290) పార్టు - ఎ

సూచనలు :

1. ప్రశ్నాపత్రము చదువుకోవటానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2-30 గంటలు కేటాయించబడినది.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.
3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.
4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.

### సెక్షన్ - 1

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **4 x 1 = 4**

1. ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న జలపాతం ఏది? అది ఏ నది పై ఉన్నది?
2. ఇన్సల్ బర్గ్ లేదా దీవికొండలు అనేవి వేని వలన ఏర్పడతాయి?

క్రింది పట్టికను పరిశీలించి దిగువ నీయబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

| వ.సం. | భూస్వరూపం | భూస్వరూప శ్రేణి |
|---|---|---|
| 1. | మహాసముద్రాలు, ఖండాలు | ప్రథమ శ్రేణి |
| 2. | పర్వతాలు | ద్వితీయ శ్రేణి |
| 3. | గాలి నీరు వలన ఏర్పడినవి | తృతీయ శ్రేణి |

3. ఆండీస్ పర్వతాలు ఏ శ్రేణికి చెందుతాయి?
4. జలపాతాలు ఏ శ్రేణికి చెందుతాయి?

### సెక్షన్ - 2

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **5 x 2 = 10**

5. ఎడారుల విస్తరణకు సంబంధించి మానవ జీవన విధానమే కారణమౌతుంది అన్న వ్యాఖ్యలపై నీవు ఏవిధంగా ప్రతిస్పందిస్తావు?

[ Turn Over...

6. అగ్నిపర్వతం ప్రేలుడు వలన ఆ ప్రాంతంలో సంభవించే నష్టములను ఊహించి వ్రాయండి.

7. జలచక్రం అనగా నేమి?

8. క్రింది వానిని జతపర్చుము. (ఈ ప్రశ్నకు సమాధానములను ప్రధాన సమాధాన పత్రంలో రాయవలెను)

| | | |
|---|---|---|
| 1) ఫ్యూజియామా అగ్నిపర్వతం | ( ) | ఏ) భారతదేశం |
| 2) స్ట్రంబోలి అగ్నిపర్వతం | ( ) | బి) టాంజానియా |
| 3) వెసూవియస్ అగ్నిపర్వతం | ( ) | సి) మధ్యదరా సముద్రం |
| 4) నార్కొండం అగ్నిపర్వతం | ( ) | డి) ఇటలీ |
| | ( ) | ఇ) జపాన్ |

9. గ్రిడ్ అనగా నేమి? అది మనకు ఎలా సహాయపడుతుంది?

## సెక్షన్ - 29

సూచన : **1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.** **4 x 4 = 16**

10. **(ఎ) ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానము ఇవ్వండి.**

ఖండాల, మహాసముద్రాల ప్రస్తుత స్థితిని కొంతమేరైనా వివరించడానికి 20వ శతాబ్ద ఆరంభంలో జర్మనీకి చెందిన వాతావరణ, భూభౌతిక శాస్త్రవేత్త అయిన ఆల్ఫ్రెడ్ వెజినర్ ఖండ చలన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. 220 మిలియన్ల సంవత్సరాల క్రితం పాంజియా అనే మహాఖండం ఉన్నదని అతను ప్రతిపాదించాడు. ఆ తరువాత ఇది అనేక పెద్ద ఖండాలుగా విడిపోయింది. ఈ ఖండాలు ఒకదాని నుంచి ఒకటి దూరంగా జరిగాయి. కోట్ల సంవత్సరాల కాలక్రమంలో కొన్ని ఖండాలు ఒకదానితో ఒకటి ఢీ కొన్నాయి. ఈ ఖండాలు ఇంకా కదులుతూనే ఉన్నాయి.

ప్రశ్న:- "ఇప్పటికీ ఖండాలు కదులుతున్నాయనే అంశం" పై వ్యాఖ్యానించుము.

**(బి) ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానము ఇవ్వండి.**

మనము నివశిస్తున్న నేలకు సంబంధించినది శిలావరణం. ఈ శిలావరణం పై వృక్షజాలం-చెట్లు, మొక్కలు, గడ్డి , జంతువులు విభిన్న రకాలుగా ప్రభావితం చూపుతాయి. రాళ్ళలో ఉండే నెర్రలు, రంధ్రాల్లోకి వేళ్ళను చూపించడం ద్వారా అవి వాతావరణ ప్రభావానికి గురయ్యేలా చేస్తాయి. నీళ్ళు, తేమ, రాళ్ళ లోపలికి ప్రవేశించడానికి దోహదం చేసి వాటిని విచ్ఛిన్నాన్ని వేగిరపరుస్తాయి. మానవులు ప్రత్యేకంగా పారిశ్రామిక విప్లవం తరువాత మనం నివశిస్తున్న భూఉపరితలాన్ని మార్చివేయడంలో ప్రధానపాత్రను కలిగి ఉన్నారు.

ప్రశ్న:- శిలావరణం మీద వృక్షజాలం, మానవ చర్యలు చూపే ప్రభావాలపై వ్యాఖ్యానించండి.

[ Contd...3

11. (ఎ) ఈ క్రింది పట్టిక చదివి ప్రశ్నలకు సమాధానములు రాయండి.

| వ.సం. | మహాసముద్రం పేరు | వివరాలు |
|---|---|---|
| 1. | పసిఫిక్ మహాసముద్రం | అమెరికాల నుండి ఆసియా మరియు ఓషియానా(ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పపువా, న్యూగినియా) వేరుచేస్తున్నది. |
| 2. | అట్లాంటిక్ మహాసముద్రం | అమెరికాల నుండి యూరప్, ఆఫ్రికాలను వేరు చేస్తున్నది. |
| 3. | హిందూ మహాసముద్రం | ఆఫ్రికా, ఆస్ట్రేలియాలను వేరుచేస్తున్నది. |
| 4. | అంటార్కిటిక్ మహాసముద్రం | పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహాసముద్రాల దక్షిణ జలాలను అంటార్కిటిక్ మహాసముద్రంగా పేర్కొంటారు. |
| 5. | ఆర్కిటిక్ మహాసముద్రం | ఒక్కొక్కసారి అట్లాంటిక్ మహాసముద్రంలో భాగంగా పరిగణిస్తారు. ఆర్కిటిక్ ప్రాంతంలో అధికభాగం విస్తరించి ఉంటుంది. ఉత్తర అమెరికా, యూరేషియా తీరాలను తాకుతుంది. |

పై వివరాలను అనుసరించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

1) పసిఫిక్ మహాసముద్రంతో సరిహద్దులేని ఖండాలు ఏవి?
2) దక్షిణ మహాసముద్రం అని దేనిని పిలువవచ్చు?
3) ఆఫ్రికా, ఆస్ట్రేలియాల మధ్య గల మహాసముద్రమేది?
4) ఆర్కిటిక్ మహాసముద్రంతో పాటు ఆస్ట్రేలియా ఖండానికి, పైన పేర్కొన్న ఏ మహాసముద్రంతో సరిహద్దు లేదు?

**(లేదా)**

11. (బి) ఈ క్రింది సమాచారాన్ని విశ్లేషించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

భూగోళంపై నిలువుగా గీయబడిన రేఖాంశాలు 360. భూమి తన చుట్టూ తాను ఒకసారి తిరిగి రావటానికి (భ్రమణంనకు) 24 గంటలు లేదా 1440 నిముషాలు సమయం తీసుకొంటుంది.

[ Turn Over...

1) భూమిపై ఒక రేఖాంశం నుండి వేరొక రేఖాంశానికి సూర్యకాంతి ప్రయాణం చేయడానికి తీసుకొనే సమయమెంత? **(సమాధానమును రుజువు చేయుము)**


2) భూమి ఒక గంట కాలమునకు ఎన్ని రేఖాంశాలు భ్రమణం చేయును?

12. (ఎ) భూపరిరక్షణ పై ఆలోచింపజేసే ఒక కరపత్రం తయారుచేయుము.

**(లేదా)**

(బి) మానవ మనుగడలో మహాసముద్రాల పాత్రను నీవు ఏవిధంగా ప్రశంసిస్తావు.

13. (ఎ) క్రింది పటం ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.



**ప్రశ్నలు :**

ఎ) ఉత్తర పశ్చిమార్ధ గోళంలలో విస్తరించి ఉన్న ఖండాలేవి?

బి) దక్షిణ తూర్పు అర్ధగోళంలలో విస్తరించి ఉన్న ఖండాలేవి?

సి) అంటార్కిటిక్ ఏ అర్ధగోళంలో గలదు? (అక్షాంశాల పరంగా)

డి) అక్షాంశాల పరంగా ఏ అర్ధగోళంలో ఎక్కువ భూభాగం గలదు?

**(లేదా)**

**(బి) మీకు ఇవ్వబడిన ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించుము.**

| | |
|---|---|
| 1. ఫ్యూజియామా అగ్నిపర్వతం | 2. ఆర్కిటిక్ మహాసముద్రం |
| 3. బారెన్ అగ్నిపర్వతం ఉన్న దేశం | 4. ఎర్ర సముద్రం |

Regd. No. : [ ] **29-A** Marks : [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 1

(తెలుగు మీడియం)

**పార్టు - బి**

తరగతి : 9) (మార్కులు : 10)

| సామర్థ్యాలు | వి.అ | ఇ.చ.వ్యా | స.నై | స.అ.ప్ర | ప.నై | ప్ర.సు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్ననెం. | 1,2,7,8,9 Part-B 14-29, | 10 | 3,4, 11 | 5,6 | 13 Part-B 30 ` 33, | 12 | 33 |
| కేటాయించిన మార్కులు | 16 | 4 | 6 | 4 | 6 | 4 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమసంఖ్య : ..................

సూచనలు : ఎ) క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి, దానిని సూచించు అక్షరమును బ్రాకెట్టు నందు రాయండి.

బి) ప్రతి ప్రశ్నకు ½ మార్కు

సి) కొట్టివేతలు, దిద్దడం పరిగణనలోనికి తీసుకోబడవు. **20 x ½ = 10**

14. సూర్యుని చుట్టూ భూమి తిరిగే దారిని ఈ విధంగా పిలుస్తారు ( )

ఎ) అక్షం బి) కక్ష్య

సి) అక్షాంశం డి) రేఖాంశం

15. లారెన్షియా భూభాగం నందు గల ప్రస్తుత ప్రాంతం ( )

ఎ) ఉత్తర అమెరికా బి) గ్రీన్‌లాండ్

సి) యురేషియా డి) పైవన్నియూ

16. ప్రపంచాన్ని మొత్తం ఎన్ని కాలమండలాలుగా విభజించారు ( )

ఎ) 22 బి) 23 సి) 24 డి) 25

**[ Turn Over...**

17. గ్రీకు భాషలో లితో "Litho" అనగా ( )

ఎ) నీరు బి) రాయి సి) గాలి డి) జీవం

18. భారతదేశంలో ఎత్తయిన జలపాతం ( )

ఎ) ఏంజల్ బి) నయాగరా సి) కుంతల డి) జోగ్

19. గంగానది జన్మస్థానం ( )

ఎ) మహాబలేశ్వర్ బి) నాసిక్

సి) గంగోత్రి డి) మానస సరోవరం

20. అత్యధిక లవణీయత గల సరస్సు ఏ దేశంలో గలదు? ( )

ఎ) రష్యా బి) చైనా సి) టర్కీ డి) అమెరికా

21. ద్రవరూపంలోని నీరు వాయురూపం లోనికి మారే ప్రక్రియ ( )

ఎ) బాష్పీభవనం బి) భాష్పోత్సేకం

సి) ద్రవీభవనం డి) ఉత్పతనం

22. మొత్తం జలభాగంలో మహాసముద్రాల వాటా ( )

ఎ) 90.25% బి) 97.25% సి) 98% డి) 96.5%

23. క్రింది వానిలో శీతల ప్రవాహం కానిది ( )

ఎ) పెరూ ప్రవాహం బి) బెంగ్యులా

సి) కెనరీ డి) గల్ఫ్ ప్రవాహం

24. సముద్రంలో ఒకే లవణీయత గల ప్రాంతాలను కలిపే రేఖలు ( )

ఎ) ఐసోథెర్మ్స్ బి) ఐసోబార్స్

సి) ఐసోహాలైన్స్ డి) ఐసోహైట్స్

25. వాతావరణంలో ఎక్కువగా గల వాయువు ( )

ఎ) నత్రజని బి) ఆక్సిజన్

సి) బొగ్గుపులుసు వాయువు డి) క్లోరిన్

[ Contd...3

26. పాంజియా అనునది ఒక ఊహాత్మక ........ ( )

ఎ) సముద్రం బి) సరస్సు సి) భూభాగం డి) నక్షత్రం

27. $0^0$ రేఖాంశాన్ని ఈ విధంగా పిలుస్తారు ( )

ఎ) భూమధ్య రేఖ బి) కర్కట రేఖ సి) మకర రేఖ డి) గ్రీనిచ్ రేఖ

28. $0^0$ అక్షాంశం నుండి $90^0$ అక్షాంశం వరకు గల ప్రాంతాన్ని (ఉత్తర అక్షాంశం) ఏమంటారు? ( )

ఎ) పూర్వ అర్ధగోళం బి) పశ్చిమార్ధ గోళం


సి) దక్షిణార్ధ గోళం డి) ఉత్తరార్ధ గోళం

29. నదుల కోత వలన క్రింద సన్నగా పైన వెడల్పుగా ఉండే లోతైన లోయను ఏమంటారు? ( )

ఎ) V ఆకారపు లోయ బి) U ఆకారపు లోయ

సి) L ఆకారపు లోయ డి) పగులు లోయ

**ప్రక్క పటంను పరిశీలించి A, B, C, D అనే అక్షరాలు భూ అంతర్భాగాన్ని ఎలా విభజిస్తున్నాయి.**




30. A దేనిని సూచిస్తున్నది

31. B దేనిని సూచిస్తున్నది

32. C దేనిని సూచిస్తున్నది

33. D దేనిని సూచిస్తున్నది